నిందితులపై చర్యలు తప్పవు

విశాలాంధ్ర-తాడేపల్లి : ముగ్గు రోడ్డు ఘటనలో నిందితులపై చర్యలు ఉంటాయని తాడేపల్లి సీఐ మల్లిఖార్జునరావు తెలిపారు. గురువారం తాడేపల్లి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ముగ్గురోడ్డు పరిసర ప్రాంతాలలో పోలీసులు నిఘా ఉంటుందని సీసీ కెమెరా ఏర్పాట్లుపై పరిశీలిస్తున్నామని తెలిపారు. ఇక నుంచి తమ పద్ధతిలో గంజాయి, ఇతర అవాంచనీయ ఘటనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాన్యావర్ బ్రాండ్ అంబాసిడర్‌గా రామ్ చరణ్

విశాలాంధ్ర-గుంటూరు : భారతదేశంలో పురుషుల ఫ్యాషన్ సెలబ్రేషన్ వేరే బ్రాండ్ అనగానే అందరికి గుర్తుకువచ్చే అగ్రగామి బ్రాండ్ మాన్యావర్. అలాంటి ఈ బ్రాండ్ ఇప్పుడు తమ బ్రాండ్ అంబాసిడర్‌గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ను ప్రకటించింది. ఇది పెళ్లిళ్ల, పండుగల సీజన్. ఈ సీజన్‌లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు కొత్త క్యాంపెయిన్‌ను మాన్యావర్ మొదలుపెట్టింది. సమకాలీన భారతదేశ స్వరూపాన్ని... దేశ సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించేలా ఉంటారు రామ్ చరణ్. ఆయన ఎలా అయితే మన సంప్రదాయాలకు నిలువుటద్దంలా కన్పిస్తారో, అలాగ మాన్యావర్ కూడా అలాంటి ఆలోచనలతోనే ఎల్లప్పుడూ ముందుకు వెళ్తుంటుంది. రామ్ చరణ్ మాట్లాడుతూ సంప్రదాయం, కుటుంబ విలువలకు మాన్యావర్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ మోదీ మాట్లాడుతూ రామ్ చరణ్‌ను మాన్యావర్ కుటుంబానికి స్వాగతించడం తమకు గౌరవంగా ఉందని అన్నారు.

జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషిచేసే జీ తెలుగు ఛానల్ జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2ను ఈ ఆదివారం మీ ముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించింది. మహిళల ప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్, జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రధానోత్సవం పార్ట్-1 ప్రేక్షకులను అలరించింది. ఇక, ఈ మెగా ఈవెంట్ పార్ట్-2 ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమౌతుంది. ప్రదీప్ మాచిరాజు-రష్మీ గౌతమ్ వ్యాఖ్యాత లుగా వ్యవహరించనున్నారు. నేచరల్ హీరో నాని రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారనుంది. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్ కన కాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ అవార్డు వేదికపైనే జరుపుకోనున్నారు.

కంకణాల శంకర్‌కు పితృవియోగం

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు కంకణాల శంకర్ తండ్రి కంకణాల సాంబశివరావు(78) గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన గత 12 సంవత్సరాలుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. కొద్ది రోజులుగా ఆయన ఆరోగ్యం మరింత క్షీణించింది. సాంబశివరావు భౌతికకాయాన్ని కాజ టోల్ గేట్ వద్ద గల శంకర్ నివాస గృహం వద్ద ఉంచారు. జనసేన, టీడీపీ, కాపుదళం నాయకులు, వివిధ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రూ.90 వేల విలువైన పాడి గేదె మాయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరులో ఓ పాడి గేదె మాయమైంది. వివరాల మేరకు ఆత్మకూరుకు చెందిన పనిమిరెడ్డి అప్పారావు గత కొంత కాలం క్రితం రూ.90 వేలతో పాడి గేదెను కొనుగోలు చేసి మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపధ్యంలో బుధవారం రాత్రి తన ఇంటి ఆవరణలో కట్టి వేసిన పాడి గేదె కనిపించకుండా మాయమైంది. స్థానికులను విచారించినా ఆచూకీ లభించలేదు. పాడి గేదె మెడ తాడు ఊడతీసుకుని వెళ్లిపోయిందా? లేక గుర్తుతెలియని దుండగులు ఎవరైనా గేదెను ఊడతీసుకుని పారిపోయారా? అనేది తెలియరాలేదని బాధితుని బంధువులు తెలిపారు.

నేడు జగనన్నకు చెబుదాం..

విశాలాంధ్ర, తెనాలి : కొత్తపేటలోని శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఈ నెల 3న జగనన్నకు చెబుదాం కార్యాక్రమం జరుగుతుందని, జిల్లా, మండల అధికారులు హాజరౌతారని మున్సిపల్ కమీషనర్ ఎం.జశ్వంత రావు తెలిపారు. అర్హత ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారు, ప్రభుత్వ సేవలు, న్యాయం జరగని వారు నేరుగా ఈ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని పురప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భారతదేశంలో రషీన్‌బన్‌ను విడుదల చేసిన గోద్రెజ్ ఆగ్రోవెట్

గుంటూరు: అతిపెద్ద, విభిన్న వ్యవసాయ వ్యాపారాలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, భారతదేశంలో అధునాతన తెగులు నియంత్రణ ఉత్పత్తి రషీన్‌బన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. జపాన్‌కు చెందిన నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్ కనుగొని, అభివృద్ధి చేసిన పేటెంట్ కెమిస్ట్రీతో, పుష్పించే దశలో మిరప పంటలను రక్షించడానికి జీఏవీఎల్ సహకారంతో రషీన్‌బన్ ను అంతర్జాతీయంగా తొలిసారి భారతదేశంలో విడుదల చేసింది. పుష్పించే దశలో మిరపలో కనిపించే విస్తృత శ్రేణి తెగుళ్లను ఒకే దెబ్బలో నాశనం చేసే రషీన్‌బాన్‌ను విడుదల చేయటం ద్వారా, తెగుళ్లతో సమర్థవంతంగా పోరాడడంలో రైతులకు సహాయపడటానికి ప్రయత్నిస్తుంది. ఇది చీడపీడలు లేని పంటల ద్వారా దిగుబడిని పెంచడానికి సహాయపడుతుంది.

రైతును ఆదుకునేలా కనీస ప్రయత్నమేది...

కరువు మండలాల్లో సీపీఐ బృందం పర్యటన

స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంట భూములు బీడుగా మారి సుమారు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి వేసిన పంట నాశనమవుతుంటే, ఆయా పంటల రైతాంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కనీస ప్రయత్నం చేయకపోవడం విచారకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. ఎండుతున్న పంటను చూసి రైతు పెడుతున్న గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్ లోని వీఎస్‌కే హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు జిల్లాలోని తెనాలి, మంగళగిరి తదితర ప్రాంతాలలో ఉన్న మాగాణి భూములు మెట్ట భూములను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కరువును ఎదుర్కొంటున్న సుమారు 400 పైచీలకు ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేది వరకు కరువు మండలాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలకు సీపీఐ, రైతు సంఘం నాయకత్వం వచ్చినప్పుడు జరిగే పర్యటనలో ప్రజలు భాగస్వాములై తమ సహకారాన్ని అందించాలని కోరారు. నీటి వాటాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రమైన అన్యాయం జరిగిందని, కృష్ణా జలాల పున:పంపిణీకి సంబంధించిన ఇటీవల విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ అత్యంత ద్రోహపూరితంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీటి వాటాల విషయంలో ఏపీకి అన్యాయం చేసిందని అన్నారు. గెజిట్ నోటిఫికేషన్ విషయంలో పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత యత్నాలను వ్యతిరేకిస్తూ విజయవాడలో ఈ నెల 14, 15 తేదీలలో జరిగే 30 గంటల దీక్షలో రైతులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీల భారాలను, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెంటనే ఉపసంహరించాలని, ఇంటి అవసరాలకు వినిగించే విద్యుత్‌ను యూనిట్ ఒక రూపాయికే నాణ్యమైన విద్యుత్ అందించాలని, కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని విశాఖలో కాకుండా కర్నూల్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత మైన్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పెన్షన్ల పెంపుదలపై ఈ నెల 10వ తేదిన విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సులో అన్ని వర్గాల పెన్షన్‌దారులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే 30 గంటల దీక్షను జయప్రదం చేయాలని, అదేవిధంగా ఈ నెల 27, 28 తేదీలలో రైతు, కార్మిక సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని రైతులు, కార్మికులకు పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన విద్యా సంస్థల బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, నాయకులు బి.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16 శాతం హెచ్ఆర్ఏ అమలు ఉత్తర్వులు హర్షణీయం

విశాలాంధ్ర-గుంటూరు : కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు 16 శాతం హెచ్ఆర్ఏ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం ఆనందదాయకమని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఏపీ ఎన్జీఓ హోంలో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో పనిచేయుచున్న ఉద్యోగులకు జనాభా ప్రాతిపదికన 16 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఇచ్చిన దరఖాస్తు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కేవీ శివారెడ్డి, ప్రభుత్వ సలహాదారు(ఉద్యోగుల సంక్షేమం) నలమారు చంద్రశేఖర్ రెడ్డికు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శి కూరాకుల శ్రీనివాసరావు, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, గుంటూరు నగర అధ్యక్షులు ఎస్‌పీఎస్ సూరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులుగా కరీమ్

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులుగా షేక్ కరీమ్, నగర అధ్యక్షులుగా ఏసు రాజులు నియమితులయ్యారు. ఈ మేరకు గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ చేతుల మీదుగా గురువారం నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షులు పనిచేసిన కరీమ్ నగర విభాగానికి మంచి పేరు తీసుకువచ్చారని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కరీమ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, రుద్రరాజు, మస్తాన్‌వలి, కన్నయ్య, నీరజ్ కుందన్, నగేష్ కరియప్ప, నాగమదు యాదవ్, లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ ఉస్మాన్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబటి రతయ్య, గద్దం పాల్ విజయ్‌కుమార్, సుధీర్‌బాబు, జాని, మల్లెలే మోషే, ఇస్మాయిల్, బాబు, మదన్, సుమంత్, తిరుమలరావు, మీరావలి, ఏసు బాబు, షేక్ గౌస్, గౌసియ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జననీ కంపెనీ ప్రత్తి క్షేత్ర ప్రదర్శనకు స్పందన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: జననీ కంపెనీ వారి ప్రత్తి క్షేత్ర ప్రదర్శనకు రైతుల నుంచి మంచి స్పందన లభించిందని కంపెనీ పి.యం. షేక్.నాగుల్ మీరా చెప్పారు. యడ్లపాడు మండలం కొండవీడుకోట గ్రామ రైతుల పొలాల్లో జననీ కంపెనీ వారి ఆధ్వర్యంలో సర్కార్ బి.జి-11 ప్రత్తి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎడ్లపాడు, నాదెండ్ల మండలాల నుంచి రైతులు సుమారుగా 650మంది రైతులు ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని జననీ కంపెనీ విత్తనాల ద్వారా రైతులు పండించిన ప్రత్తి పంట పొలాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంపెనీ పి.యం. మాట్లాడుతూ వర్షబావ పరిస్థితులను తట్టుకొని సుమారు 16నుంచి 18 క్వింటాళ్ళు దిగుబడిని రైతులు పొందవచ్చని తెలియజేశారు. డిస్ట్రిబ్యూటర్లు శ్రీసాయినాథ్ సీడ్స్ రామారావు, శ్రీసాయి కెమికల్స్ వెంకటేశ్వరావు, కంపెనీ మేనేజర్లు వెంకటేశ్వర్లు, వెంకటేష్, టి.వెంకటసాయి కృష్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర-తాడికొండ : దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం మంగళగిరికి చెందిన షేక్ కరీముల్లా అనే వ్యక్తి తాడికొండలోని పీర్ల సావిడి కొండ వెనక ఆరు సెంట్ల స్థలం మరో రెండు సెంట్లు భూమిని ఆక్రమించుకొని షెడ్లు నిర్మించాడు. ఈ విషయమై తాడికొండకు చెందిన షేక్ ఖలీల్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కరిముల్లా అనుచరుడు షేక్ మొయినుద్దీన్ గత నెల 14న ఖలీల్‌పై దాడి చేశారు. ఖలీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోర్టు అనుమతితో మొయినుద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు.

రేపు చేనేత కార్మికుల ప్రదర్శన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపులో భాగంగా నగర పరిధిలోని రత్నాల చెరువు పాత మంగళగిరి టిడ్కో ఇళ్ళు రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాలలో గురువారం మగ్గాల షెడ్ల వద్దకు వెళ్లి చేనేత కార్మికులను కలిసి ప్రస్తుతం ఇస్తున్న మజూరి ఒప్పందం ఈ నెల 19వ తేదిన ముగుస్తున్న కారణంగా మరల మజూరి పెంచుకోవలసిన అవసరం ఉన్నదని, ఈ రెండు సంవత్సరాల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు, గ్యాస్ ధరలు పెరిగాయని దీనికి తగిన విధంగా మజూరి పెంచుకోవలసిన అవసరం ఉన్నదని చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు మగ్గాల షెడ్ల వద్ద ప్రచారం నిర్వహించారు. దీనికోసం ఈ నెల 4వ తేదిన పాత మంగళగిరి కళ్యాణ మండపం వద్ద నుంచి జరిగే ప్రదర్శనలో చేనేత కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, నాయకులు రామనాథం పూర్ణచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, డోకుపర్తి రామారావు, వెంకట సుబ్బారావు, కూరపాటి కోటేశ్వరరావు, వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ కేసులతో వేధింపులు : డాక్టర్ నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు సమర్థవంతమైన పాలన సాగించిన చంద్రబాబు నాయుడు నిస్వార్థానికి, నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తారని, దొంగ కేసులతో చంద్రబాబును వేధింపులకు గురిచేయడం దుర్మార్గమని టీడీపీ బీసీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు అనంతపురం నుండి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద వరకూ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర గురువారం గుంటూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా సైకిల్ యాత్రలో నిమ్మల శేషయ్య పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం మీడియా మాట్లాడుతూ రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్‌లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని వాపోయారు. జీవోలిచ్చిన అజేయ కల్లాం 'రెడ్డి'ని ఇంత వరకు కనీసం విచారణ కూడా జరపలేదని మండిపడ్డారు. బెయిల్ వస్తుందనే భయంతో జగన్ తాను దోచుకుంటున్న మద్యం కుంభకోణాన్ని చంద్రబాబుకు ఆపాదించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. చంద్రబాబు రాజకీయ సభల్లో పాల్గొనకూడదని, మీడియా సమావేశాలు పెట్టకూడదంటూ హైకోర్టులో పిటిషన్లు వేసి జగన్ తన పిరికితనాన్ని బయట పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు.

క్రీస్తు నందు మృతులు పునరుత్థానం పొందుతారు: బిషప్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సకల లోక మానవాళి క్రీస్తు నందు విశ్వాసంతో మరణిం చిన వారు తిరిగి పురుత్థాను లవుతారని గుంటూరు పీఠాధిపతులు రైట్ రెవ. డాక్టర్. చిన్నాబత్తిని భాగ్యయ్య రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. స్థానికి బాలయేసు కథెడ్రల్ దేవాలయ ప్రాంగణంలో గల సమాధులకు సంబంధించి సకల ఆత్మల పండుగ సందర్భంగా దివ్యపూజా బలి కార్యక్రమం సమాధుల స్థలిలో గురు వారం సమాధుల పండుగ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిషప్ భాగ్యయ్య ప్రజలకు దైవ వర్తమానం అందించారు. ఫిరంగిపురంలో దేవాలయ ప్రాంగణంలో ఉన్న సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దేవాలయ విచారణ గురువులు రెవ.డా.పామిశెట్టి బాలస్వామి, సహాయ గురువులు అనిల్‌కుమార్, జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన దేవాలయాల విచారణ గురువులు, కమిటీ సభ్యులు, పరిచర్య సహాయకులు, సిస్టర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక సంకేత భాష వెర్షన్‌లో విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం

గుంటూరు: ఖిచ్ ఖిచ్ రహిత స్వరాన్ని అందించాలనే తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్, భారతదేశంలోని బధిరుల సంస్థలకు విద్య, అవగాహన, సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. విక్స్ కాఫ్ డ్రాప్స్ ప్రతిసారీ ఎటువంటి ఖిచ్ ఖిచ్ లేకుండా భారతీయులు జీవితంలోని క్లిష్టమైన క్షణాలలో మాట్లాడేందుకు ఎలా సహాయపడిందో హైలైట్ చేసే ఐకానిక్ క్యాంపెయిన్‌లతో గుర్తింపు దక్కించుకుంది. ఈ నెల ప్రారం భంలో, విక్స్ కాఫ్ డ్రాప్స్ తన కొత్త విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ఆవిష్కరించేందుకు క్రికెట్ ఐకా న్ యువరాజ్ సింగ్‌తో చేతులు కలిపి, క్రికెట్ పట్ల మన దేశ ప్రజ లకు ఉన్న అపరిమితమైన ఉత్సా హాన్ని దృష్టిలో ఉంచు కుని, ఈ క్రికెట్ సీజన్‌లో 142 కోట్ల వాయిస్ ఛాంపి యన్‌లు తమ జట్టును ఉత్సాహపరి చేందుకు అవకాశాన్ని కల్పించింది.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

9న జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన గుంటూరులోని పరీక్షా భవన్‌లో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డీఈవో పి.శైలజ తెలిపారు. ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం అనే ప్రధాన అంశంపై, స్థానిక సమస్యల పరిష్కారంపై విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించేలా సైన్స్ ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం వహించాలని అన్నారు. ప్రాజెక్టుల తయారీలో శాస్త్రీయ అంశాలైన పరిశీలన, సమాచార సేకరణ, ప్రయోగాలు, సమస్యల పరిష్కార మార్గాలు, అవగాహన కార్యక్రమాలు, సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. ప్రదర్శనలో ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తారని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా ప్రాజెక్టులు వచ్చే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వివరాలకు జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ ఎస్‌కే గౌసుల్ మీరా 7842869407ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎ.రవికుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ ఎం.అప్పారావు పాల్గొన్నారు.

కేఎల్‌యూ విద్యార్థినికి అంతర్జాతీయ ఉద్యోగం

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఎంసీఏ చదువుతున్న బండి నవనీత అనే విద్యార్థిని జపాన్‌కు చెందిన హ్యూమన్ రెసోసియే కంపెనీలో రూ.24 లక్షల వార్షిక జీతంతో ఉద్యోగం సాధించినట్లు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ ఒక ప్రకపటనలో తెలిపారు. విద్యార్థిని డిగ్రీలో కామర్స్ బ్యాక్ గ్రౌండ్ కలిగి ఉన్నప్పటికీ గత సంవత్సర కాలంలో డేటా సైన్స్, ఫుల్ స్టాక్, ఎంట్రప్రెన్యూర్ షిప్‌ల వంటి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఈ విజయం సాధించగలిగేలా చేశామన్నారు. ఎంసీఏ విభాగంలో మొట్టమొదటి అంతర్జాతీయ ప్లేస్‌మెంట్ సాధించిన నవనీతను సైన్స్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ నుంచే ప్లేస్‌మెంట్ శిక్షణ ఇవ్వడం ద్వారా, ఇంటర్న్‌షిప్, కార్యశాలల ద్వారా అనేక ప్రాజెక్ట్స్ చేయించడం వలన ఇది సాధ్యపడిందని తెలిపారు. ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజి స్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ విభాగాధిపతి, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు విద్యార్థిని నవనీతను అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి మున్సిపల్ కమీషనర్ యం.జశ్వంతరావు అన్నారు. స్థానిక చెంచుపేటలోని రత్నశ్రీ పాఠశాల ఆవరణ యందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. డా.మహిత, డా.ప్రియాంక, దేవికావాణిలు పాల్గొని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు కౌన్సిలర్ యాతాటి అనిల్, డా.మహిత రోగులకు పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల, వైద్యాధికారులు డాక్టర్ డి.కిషోర్ కుమార్, డాక్టర్ దేవికావాణి, డాక్టర్ షారోన్ రంజిత్, డాక్టర్ యదునందన్, ఏసిపి సుధాకర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జంగంశ్యామ్, యుయల్‌బి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.రామ చంద్రరావు, హెల్త్ విజిటర్ పుష్పలత, విజయకుమారి, జంగం శ్యాం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మదేవర వెంకటేశ్వరరావు అంత్యక్రియలు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సమాజ సేవకులు బొమ్మదేవర వెంకటేశ్వరరావు అంత్యక్రియలు గురువారం జరిగాయి. సమాజహితవు కోరి పట్టణ పరిసరప్రాంతాల్లో అనుక్షణం సంచరిస్తూ ప్రజాహిత కార్యక్రమాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించేవారు. పట్టణంలో స్మశానవాటిక అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శిగా సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ బిల్డింగ్, లిఫ్టు పనులను నిర్వహిస్తూ మృతి చెందారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నిర్వాహకులుగా సంస్థ అభివృద్ధికి పాటుపడ్డారు. బొల్లిముంత ఫౌండేషన్, ఇస్కఫ్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. ఆయన మరణ వార్త తెలియగానే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు, హృదయ రాజు, అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, బొల్లిముంత ఫౌండేషన్ కార్యదర్శి చందుసుబ్బారావు, ఇస్కఫ్ నాయకులు పి.నారాయణరావు, అంబటి సీతారామయ్య, శ్రీకాంత్, సీపీఐ నాయకులు బొల్లిముంత కృష్ణ, ఏఐటీయూసీ అధ్యక్షులు గురుబ్రహ్మం తదితరులు ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

అంకినీడు స్ట్రోక్ సెంటర్‌కు జాతీయ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: వాయిస్ ఆఫ్ హెల్త్ కేర్ స్ట్రోక్ ఇన్నోవేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డుల నుంచి బెస్ట్ కాంప్రహెన్సివ్ స్ట్రోక్ సెంటర్ విభాగంలో లలిత హాస్పిటల్స్ గ్రూపుకు చెందిన అంకినీడు స్ట్రోక్ సెంటర్‌కు జాతీయ స్థాయి అవార్డు లభించిందని అంకినీడు స్ట్రోక్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ పేర్కొన్నారు. అహ్మదాబాద్ లోని తాజ్ స్కై లైన్‌లో అక్టోబర్ 27న జరిగిన స్ట్రోక్ కాన్క్లేవ్ కాన్ఫరెన్స్ 2023లో గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి రిషికేష్ పటేల్ చేతుల మీదుగా అవార్డును లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డీన్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ సందర్భంగా లలిత హాస్పిటల్స్ యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ పివి రాఘవ శర్మ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి అడ్వాన్స్‌డ్ స్ట్రోక్ సెంటర్‌గా అంకినీడు స్ట్రోక్ సెంటర్ గుర్తింపు పొందిందన్నారు. నలుగురు న్యూరాలజిస్టులు, ఇద్దరు న్యూరో సర్జన్లు, 1.5టి ఎమ్ఆర్ఐ పక్షవాత చికిత్సల కోసం ప్రత్యేక న్యూరో ల్యాబ్ తమ హాస్పటల్ నందు ఉన్నట్లు చెప్పారు. అంకినీడు స్ట్రోక్ సెంటర్ కు జాతీయస్థాయి అవార్డు వచ్చిన నేపథ్యంలో గుంటూరులోని ప్రముఖ డాక్టర్లందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

గోడపత్రికల ఆవిష్కరణలో విద్యార్థి సంఘాల నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం... విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణంలో ఉన్న సీపీఐ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్ జీ మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో, వామపక్ష ఎమ్మెల్యేల, ఎంపీల పదవి త్యాగంతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూను కోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం ఈ నెల 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా అన్ని విద్యార్థి, యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా, నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తానని జనానికి కళ్ళబొల్లి మాటలు చెప్పి యువత ఓటులు గంప గుర్తుగా గుద్దించుకోని కడపలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టకపోవడమే కాకుండా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరణ చేస్తుంటే చోద్యం చూస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని, ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యా యని ఆరోపించారు. కేసుల భయంతో మోదీ ముందు మోకరిల్లుతున్నారని, రాష్ట్ర విభజన హామీలలో ప్రధా నమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎస్ఎఫ్ఐ మున్నా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 8వ తేది వరకు జిల్లాలోని అన్ని మండలాలు, నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు, పత్రికా సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. 8న రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్‌కు ప్రతిఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మంగళగిరి నియోజకవర్గ కో-కన్వీనర్ మత్తే అభిషేక్, యార్లగడ్డ శివ గోపి, భార్గవ్, హనోక్ బాబు, అజయ్, మల్లెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PASUPULATI RAJA** (Old Name), S/o. PASUPULATI SRINIVASARAO R/o. Door No. 19-15-129, IPD COLONY, 4th lane, Sangadigunta, Guntur - 522003, Guntur District, A.P., have changed my name to **PASUPULETI RAJA**. Hereafter my name is known as **PASUPULETI RAJA**.

BAPATLA COLLEGE OF PHARMACY :: BAPATLA

Affiliated to JNTU, Kakinada, Sponsored by Bapatla Education Society, Bapatla-522101, A.P., Ph : 08643-223202, 224144, Email : bcp.principal@gmail.com

SPOT ADMISSION AND "B" CATEGORY INTO M.PHARMACY COURSE

Eligible candidates who wish to join into **M.Pharmacy Course (Pharmaceutics & Pharmaceutical Analysis Specializations)** specializations have to appear in person with all the original certificates on **07-11-23 at 11 am in the college office.**

Place: BAPATLA
Date: 03.11.2023

Sd/- MUPPALANENI SRINIVASA RAO, PRESIDENT
Sd/- MANAM NAGESWARA RAO, SECRETARY

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన **Axis Bank Limited,** Guntur బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి రావి కల్యాణకిరణ్ గారికి ది.04-08-2008న రెండు వేరు వేరు విక్రయ దస్తావేజు నెంబర్లు 1806/2008 & 1807/2008 యస్.ఆర్.ఓ. ఫిరంగిపురం ద్వారా మన్నవ కృష్ణమూర్తి గార్ల వలన విక్రయం పొంది యున్నారు. సదరు రావి కల్యాణ కిరణ్ గారు అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ టైటిల్ మరియు ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన దస్తావేజు నెంబర్లు 1806/2008 & 101/2005 యస్.ఆర్.ఓ. ఫిరంగిపురం గల డాక్యుమెంట్లు పోయినవని, దొరకలేదని తెలిపి యున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజులపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరు చేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 15 రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ వలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్ఫేదిఆస్తిగా భావించి లోను మంజూరు చేయ బడునని మరియు గడువు అనంతరము వచ్చు అక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥, ఫిరంగిపురం సబ్.డి॥, యడ్లపాడు (మం), కొండవీడు గ్రామ సర్వే నెం.653లో య.5-03 సెంట్ల భూమికి **హద్దులు తూర్పు:** శ్రీ విశ్వంజీ స్వామి గారి భూమి, **దక్షిణం:** రెడ్డి నరసయ్య వగైరాల భూమి, **పడమర:** షేక్ అబ్దుల్ కరీమ్ గారి భూమి, **ఉత్తరం:** శ్రీ విశ్వంజీ స్వామి గారి భూమి.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

20 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని తేరాల ఎస్టీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీ వీడి వైసీపీలోకి చేరారు. గురువారం వారు మాచర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. వారికి ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మరుగుదొడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

విశాలాంధ్ర-శావల్యాపురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మరుగుదొడ్ల మరమ్మతులకు మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షలు మంజూరు అయినట్లు ప్రధానోపాధ్యాయిని బొడ్డపాటి విజయలక్ష్మి గురువారం తెలిపారు. అక్టోబర్ 30వ తేదిన విశాలాంధ్రలో వచ్చిన మౌలిక వసతులు లేక విద్యార్థుల అవస్థలు వార్తకి స్పందించి నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో గతంలో పాఠశాలలో నాబార్డు నిధుల ద్వారా నిర్మించిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేసిన డ్వామా పీడీ గంగవరపు జోసఫ్ కుమార్, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీఐగా శరత్ బాబు బాధ్యతలు

విశాలాంధ్ర-మాచర్ల : మాచర్ల అర్బన్ సీఐగా పి.శరత్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు గుంటూరు సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సీఐ శరత్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించానన్నారు. నిషేధిత గుట్కా, మట్కా, జూదం, నాటు సారా అమ్మకాల వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఆటోలు, దుకాణదారులు, చిరు వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే సహించేది లేదన్నారు. పట్టణంలో దొంగతనాలు జరగకుండా రాత్రి సమయాలలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిషేధిత వ్యాపారులకు పాల్పడిన వారి సమాచారాన్ని అందించి పట్టణవాసులు సహకరించాలని, సహకరించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

పురుగు మందుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలో ఉన్న పలు పురుగు మందులు దుకాణాలను మాచర్ల వ్యవసాయ డివిజనల్ అధికారి జగదీశ్వరరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను రైతులకు విక్రయించాలని హెచ్చరించారు. స్టాక్ బోర్డు, ధరల పట్టిక దుకాణం బయట ప్రదర్శించాలని సూచించారు. ఆయన వెంట స్థానిక వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి ఉన్నారు.

మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి హనీఫ్ రాజీనామా

విశాలాంధ్ర-నరసరావుపేట: మార్కెట్ యార్డ్ యార్డ్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఎస్ఏ హనీఫ్ గురువారం యార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తనను గత నాలుగేళ్లుగా అనేక విధాలుగా అవమానాలకు గురిచేసారని, తాను ఇప్పటివరకు సహించానని ఇంకా ఉండలేక తన పదవికి రాజీనామా చేస్తున్నానని అన్నారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ విజయ్ సాయి రెడ్డిలు తనపై ఉన్న నమ్మకంతో తనను పట్టణ పార్టీ అధ్యక్షులుగా నియమించారని, నేటి నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని అన్నారు. పార్టీ ఆదేశానుసారం తాను నడుచుకుంటానని, ఎమ్మెల్యే తనను పలుమార్లు అవమానించినందునే చైర్మన్ పదవికి రాజీనామా చేశానని హనీఫ్ అన్నారు. తనను ఎమ్మెల్యే ఏ విధంగా అవమానపాలు చేశారని అంశాలను విలేకరులకు వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థినీలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక డాక్టర్ బిఆర్అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినులు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో గత నెల 30న అమరావతిలో నిర్వహించిన కోకో పోటీలలో ఆర్ అంజలిబాయి, కె ఝాన్సి గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ 'మేరిమంజుల గురువారం తెలిపారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లా చిగిజర్లలో గత నెల 28 నుంచి 30 వరకు జరిగిన జూడో అండర్-19 పోటీలలో 36 కేజీల విభాగంలో ఎం పుష్పలత సిల్వర్ మెడల్, 63కెజీల విభాగంలో కె ప్రియాంక, 70 కేజీల విభాగంలో ఎం దీపిక బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులను, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్ మేరి మంజుల, వైస్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, పీడీ మహబూబి, పీఈటీ నసీమ, ఉపాధ్యాయినులు చెంచులక్ష్మి, పుష్పలత అభినందించారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వ ర్యంలో ప్రతిష్టాత్మకంగా కొండపైన నిర్మిస్తున్న పునర్నిర్మాణం శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణంకు శావ ల్యపురం వైఎస్ఆర్సీపి మండల పార్టీ అధ్యక్షులు భీమని అంకారావు ధర్మపత్ని మస్తానమ్మ వారి కుటుంబ సభ్యులు జరుగుతున్న పనులను గురువారం ప్రత్యేకంగా పరిశీలించి నిర్మాణంకు 2 లక్షల 116 రూపాయలను ఆలయ పట్టణ అభివృద్ధి సేవా సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. వారు మాట్లా డుతూ పురాతనమైన దేవాలయాలకు చేయూతనిచ్చే అవకాశం కల్పించినం దుకు కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దాతలను కమిటీ వారు దృశ్యాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పెండాల పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి రామారావు, కార్యదర్శి జాజుల మాల్యాద్రి, ట్రెజరర్ రెడ్డి నగేష్ బాబు, వైస్ చైర్పర్సన్ గంధం బాలిరెడ్డి, కొత్త మాస శివ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-నరసరావుపేట: నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంఎల్ఏ డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా గురువారం లబ్ధి దారులకు అందజేశారు. నరసరావుపేట లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 17 మంది లబ్దిదారులకు రూ.17.25లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేశారు.

అన్నదాతల పక్షాన సీపీఐ 'పొలం బాట'

పంట పొలాల పరిశీలన

కూలీలతో మాటా మంతి

విశాలాంధ్ర-ఈపూరు : రైతాంగ సమస్యల పట్ల సీపీఐ అంకితభావంతో ముందుకుసాగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో ఆయా మండలాల్లో పంటలు వేసి నీరు అందక పంటలు ఎండి పోయి అన్నదాతలు అవస్థలు పడుతుంటే వారికి అండగా సీపీఐ పొలం బాట పట్టింది. ప్రభుత్వం దృష్టికి అన్నదాత సమస్యలు తీసుకు వెళ్లి ఆరుతడిపంటలకు నీరు అందించటంతోపాటు, సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావుల నేతృత్వంలో గురువారం మండల పరిధిలోని బోడిశంభునివారిపాలెం, బోడెపూడివారి పాలెం, కొండ్రముట్లపాలెం, కొండ్రముట్ల గ్రామాలకు చెందిన వ్యవసాయ క్షేత్రాల్లో నేతలు పర్యటించారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తాళ్ళూరి బాబూరావు, రైతు సంఘ జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, వినుకొండ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకత్వం ఆయా గ్రామాల్లోని పంట పొలాలను పరిశీలించారు. రైతులు, రైతు కూలీలతో ఈ సందర్భంగా ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు, రైతు కూలీలు దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నట్లు సీపీఐ నాయకులు గుర్తించారు. ప్రభుత్వం పట్టించుకోవటం లేదని రైతులు ఈ సందర్భంగా నాయకులకు తెలిపారు. బోడెపూడి వారిపాలెం గ్రామానికి చెందిన చల్లా కృష్ణా, నలబోలు శివ అనే రైతులు తమ పొలాల్లో వేసిన పొగాకు పంట నీరులేక ఎండిపోతుండటంతో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి ఆ నీటిని నిల్వ చేసి, మోటారు ద్వారా పంటకు అందిస్తున్న దృశ్యాన్ని రాష్ట్ర,

జిల్లా నాయకులు స్వయంగా పరిశీలించారు. రైతులు ఒక ఎకరా పంటకు ట్యాంకర్ల ద్వారా నీరందించేందుకు పంట పూర్తయ్యే వరకు సుమారు 40వేలు ఖర్చు అవుతుందని, ట్రాక్టరు దున్నకం, కూలీలు, పురుగుమందులు, ఎరువులు వంటివాటితో కలిపి ఒక ఎకరాకు సుమారు రు.లక్ష ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. అప్పులు చేసి పంటలు సాగు చేసినా ప్రభుత్వాలు కనీసం పట్టించుకోవటం లేదని ఈ సందర్భంగా రైతులు నాయకుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జిల్లాలో వ్యవసాయ పంటల సాగు, రైతాంగ పరిస్థితిని రాష్ట్ర నాయకులకు వివరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోహన్‌చంద్, తెలుగురైతు సంఘం అధ్యక్షుడు ముంద్రు హనుమంతరావు, టీడీపీ నాయకులు అంజయ్య, సిపిఐ నాయకులు బూదాల సాగర్‌బాబు, పూట్ల రామారావు, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, దారా రమేష్, కొప్పెరపు మల్లికార్జున, ఆర్.వందనం, షేక్ మస్తాన్‌వలి, పోట్లూరి వెంకటేశ్వర్లు, నాదెండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ అమలు చేశాం: ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని 30వ వార్డులో గురువారం జరిగిన గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమానికి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పేదలందరికీ సంక్షేమం, అభివృద్ధి అందాలనే ఉద్దేశ్యంతో పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రంలో రెండు లక్షల ముప్పది ఒక్క వేల కోట్ల రూపాయలు ప్రజలకు సంక్షేమం రూపంలో అందిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేకపోయారని విమర్శించారు. ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాల కాలేజీ, హాస్టల్ ఐదు ఎకరాల్లో నిర్మిస్తున్నామని, షాదీఖానాకు 50 సెంట్లు భూమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. పట్టణ సమీపంలో ఎస్టీ హాస్టల్ మరియు పాఠశాల, కళాశాల నిర్మాణం నిమిత్తం ఐదు యకరాల్లో రూ.18కోట్లుతో నిర్మాణాలు ప్రారంభించామన్నారు. సుగాలీలు కల్యాణ మండపం, దేవాలయం నిర్మించుకునేందుకు 30సెంట్లు స్థలం ఇచ్చామని, దానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం కూడా పూర్తయిందన్నారు. మోటారు వర్కర్లు రోడ్డు పక్కన ఉండటాన్ని చూసి వారికి పది ఎకరాల స్థలం ఆటో నగర్‌కు కేటాయించామని, ఆరు యకరాలు లారీ స్టాండ్ కు మంజూరు చేశామని తెలిపారు. వినుకొండ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతుంటే మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోర్టులకు వెళ్లి అడ్డుకోవటాన్ని దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసింది కాబట్టే ధైర్యంగా మరో అవకాశం ఇవ్వాలని కోరుతూ వారి దగ్గరికి వెళ్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మీకు మంచి జరిగిందంటేనే మరో అవకాశం ఇవ్వాలని కోరడంలో తమకున్న ధైర్యం అర్థమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, పి.ఎస్ ఖాన్, ఎమ్మెస్ కే భాష, డి చెన్నయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు బేతం గాబ్రియల్, టి రాజేష్ కన్నా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : "నేషనల్ లైవ్ స్టాక్ మిషన్"ద్వారా గొర్రెలు, మేకలలో ముఖ్యంగా యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక లాభాల సేకరణ కొరకు అవగాహన సదస్సు వినుకొండ లోని పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పల్నాడు జిల్లా డి ఏ హెచ్ ఓ డాక్టర్ పి రామారావు మరియు అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్సిహెచ్ నరసింహులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించాల్సిన మెలకువలను వివరించారు అలాగే పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేయుచున్న వివిధ రకాల పథకాలను వాటికి సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించారు. రైతులు సత్వర మరియు మెరుగైన ఫలితాల సాధన కోసం పలు సూచనలను అందజేశారు. ఈ సమావేశంలో వినుకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాల పశు వైద్యాధికారులు ఈపూరు సెక్టార్ ఏడీ డాక్టర్ పి శ్రీనివాసమూర్తి మరియు వినుకొండ సెక్టార్ ఏడి డాక్టర్ .బి .సరోజా దేవి మరియు ఏఎస్ఏలు గోపాలమిత్రలు పారా వెటర్నరీ సిబ్బంది తోపాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేశారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు : చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం గుంటూరుకు చేరింది. నల్లచెరువు మూడు బొమ్మల సెంటర్ వద్ద డేగల ప్రభాకర్ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పిల్లలకు మేనమామ అంటూనే ఏన్నో ఏళ్లుగా వారి కోసమే అమలు అవుతున్న 27 పథకాలు రద్దు చేశారని మండిపడ్డారు. పైగా ఎస్సీ, ఎస్టీలను ఎంతో అభివృద్ధి చేశామంటూ మంత్రులు గొప్పలు చెప్పడం దారుణమన్నారు. వైసీపీకు 151 సీట్లు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల చేతుల్లోనే ఆ పార్టీ ఓటమి చెందే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. నాలుగున్నరేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలపై జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

యర్రబాలెంలో విలువైన కోడి పుంజులు మాయం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధి యర్రబాలెంలో సుమారు రూ.80 వేల విలువైన రెండు కోడి పుంజులు మాయమయ్యాయి. సేకరించిన వివరాల మేరకు యర్రబాలెంకు చెందిన పి.వెంకటేశ్వరరావు కోళ్లను పెంచుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు కోళ్ల షెడ్డులోకి ప్రవేశించి రూ.80 వేల విలువైన రెండు కోడి పుంజులను దొంగిలించుకుని పారిపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తంచేశారు.

వినుకొండ జర్నలిస్టులకు భారత్ ప్రెస్ ఫోటో అవార్డులు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ జర్నలిస్టులు వంగపల్లి బ్రహ్మయ్య కేసానపల్లి సుబ్బారావుకు ప్రపంచ ఫోటో జర్నలిజం వేడుకల్లో జరిగిన ఫోటో కాంపిటీషన్లో ఇద్దరికీ స్పోర్ట్స్ విభాగంలో అప్రిసియేషన్ అవార్డ్స్, గోల్డ్ మెడల్, చెరో రెండు వేల రూపాయలు ప్రైజ్ మని అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి వారు మరియు ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవ వేడు కలు విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రలలో నిర్వహించిన జర్నలిస్టుల ఫోటో కాంబినేషన్లో వినుకొండ చెందిన జర్నలిస్టులకు స్పోర్ట్స్ విభాగంలో అవార్డ్స్‌కు ఎంపికయ్యారు. వివిధ పత్రికలలో మరియు చానల్స్ లో పనిచేసే ఫోటో జర్నలిస్టుల ప్రతిభను గుర్తించడానికి జర్నలిజంలో పేరుగాంచిన స్వర్గీయుల పేరు మీద పలువురు సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫలకు మెమోరియల్ అవార్డులు అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులు మరియు,ఫోటోగ్రాఫర్ ల ప్రతిభ ను వెలికితీయడానికి,అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఫోటోగ్రఫీ అకాడమి ఆఫ్ ఇండియా ఫౌండర్ చైర్మన్ గ్రాండ్ మాస్టర్ తమ్మ శ్రీనివాసరెడ్డి కోరారు. ఫోటో జర్నలిజం పితామహుడు ఆస్కార్ బర్మాకిని స్మరించుకుంటూ ఈరోజు విజయవాడ బాలోత్సవ భవన్ లో కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిగా జస్టిస్ డాక్టర్ కే మన్మధరావు (ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థాన న్యాయమూర్తి) చేతుల మీదుగా వంగపల్లి బ్రహ్మయ్య ,కేసానపల్లి సుబ్బారావు లు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, అంతర్జాతీయ ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ ఎస్.వి.రామారావు(యు.ఎస్) ,గోళ్ళ నారాయణరావు,పాల్గొన్నారు. అవార్డు పొందినటువంటి వంగపల్లి బ్రహ్మయ్య కేసానపల్లి సుబ్బారావు లు ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ గ్రాండ్ మాస్టర్ టి శ్రీనివాస రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు పొందినటువంటి ఇద్దరిని వినుకొండ నియోజకవర్గ లోని పలువురు ప్రముఖులు, ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: అవుట్ సోర్సింగ్ కింద పని చేసే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ భాష ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలో ఉన్న ఏపీ జీఈఎ కార్యాలయము నందు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్ భాష మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 114 జీవో ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ వంద శాతం జీతభత్యాలు చెల్లించుటకు ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా జీతాలు పొందుతున్న వారి కేడర్లను బట్టి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీజీఈఏ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖాదిరి, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరుపై చైర్మన్ ఆగ్రహం

విశాలాంధ్ర-బొల్లాపల్లి : అడుగడుగునా నిర్లక్ష్యం చేస్తూ పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితులు అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్నాయి. సాక్షాత్తు రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ పరిశీలనలో వెలుగు చూసిన ఈ సంఘటనలకు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలో నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ సిహెచ్ ప్రతాపరెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం బొల్లాపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఎక్కువగా అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించిన చైర్మన్‌కు కొన్ని సెంటర్లలో నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు వండి పెట్టే ఆహార పదార్థాలు తయారీ గడువు ముగిసి పురుగు పట్టడం చూసిన చైర్మన్ ప్రతాపరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బొల్లాపల్లి మండలంలోని మూగ చింతలపాలెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న 51 నంబర్ అంగన్వాడి సెంటర్‌లో పరిశీలించగా వంటకు ఉపయోగించే కందిపప్పు పాడైపోయి పురుగు పట్టింది. అలాగే నూనె ప్యాకెట్లు కూడా గత సంవత్సరం క్రితమే పాడైపోయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో చైర్మన్ అసహనం వ్యక్తం చేస్తూ సదరు వస్తువులను స్వాధీనం చేసుకొని పరీక్షకు పంపించాల్సిందిగా ఫుడ్ సేఫ్టీ అధికారికి ఆదేశాలు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలలో రాష్ట్ర ఫుడ్ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్, డీఎస్ఓ పద్మశ్రీ, పీడీ మాణిక్యరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ వరలక్ష్మి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ, సీడీపీఓ అనురాధ, వినుకొండ ఎంఈఓ సయ్యద్, తహశీల్దార్ బి.కిరణ్ కుమార్, బొల్లాపల్లి ఎంఈఓ పార్వతి, తహశీల్దార్ దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ రూరల్‌లో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ వినుకొండ మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హాస్టల్‌లో పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతివారం 315 గ్రాముల చికెన్ విద్యార్థులకు పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం 40 గ్రాములు మాత్రమే అందిస్తూ పిల్లలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈఈ కార్యక్రమంలో ఫుడ్ కమీషన్ రాష్ట్ర అధికారులు, జిల్లా సేఫ్టీ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు దుర్మార్గం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మీద ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టటం దుర్మార్గమైన చర్య అని టీడీపీ శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్ అన్నారు. మద్యం నాసిరకం బ్రాండ్లతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ డబ్బుతో పరిపాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వం రవీంద్ర మీద కేసు పెట్టటం దారుణమని అన్నారు . వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి బీసీల మీద టీడీపీ నాయకులమీద కేసులు పెట్టి భయానికి గురుచేయాలని చూస్తున్నారని, 2024 ఎన్నికల్లో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెపుతారని అన్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: అధికారం ముగిసే రోజులు దగ్గరలోనే ఉండటంతో ఇంకా ఎక్కడెక్కడ అవినీతి సంపాదనకు అవకాశం ఉన్నదో అని విపరీతంగా కష్ట పడుతున్నారని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి గురువారం నాడు ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. అంబటి రాంబాబు ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు అవినీతిపై ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విపరీతంగా అవినీతి సంపాదనకు తెరలేపారని, రాజుపాలెంలో పొలం ఇంకా అనేక చోట్ల, అనేక రూపాల్లో ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తుంటే కొన్ని నెలల్లోనే ఆయన పదవి కాలం ముగుస్తూంటే తర్వాత టికెట్ గ్యారెంటీ లేదు ఇచ్చినా ఓటమి ఖాయం అని తెలిసి, దీపం వుండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అనీ, అధికారం వుండగానే నాలుగు రాళ్ళు వెనుక వేసుకోవాలి అనే భావనతో విపరీతంగా అక్రమ సంపాదనకు ప్రణాళికలు రూపొందించిలో, వేగంగా పావులు కదుపుతున్నారు అని పేర్కొన్నారు. దీనికి జిల్లా పరిషత్ స్థలం ఇంకా అనేక స్థలాలు కేంద్ర బిందువుగా మారాయి అని అన్నారు. ఈ కొద్ది నెలల్లో అన్నా రాంబాబు అవినీతిని ఆపి అభివృద్ధి పై దృష్టి సారించాలి అని దివ్వెల సూచించారు.

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: అడ్డుకున్నందుకే రిలే నిరాహార దీక్షలు మొదలుపెట్టినట్లు నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకటసాంబశివరావులు తెలిపారు. గురువారం గుంటూరు రోడ్డులోని జనసేన కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. గతంలో జరిగిన పవన్ కళ్యాణ్ సభ విజయవంతం అయితే నియోజకవర్గం పాదయాత్ర చేస్తానని మొక్కుకున్న మొక్కులో భాగంగా పాదయాత్రకు అనుమతి అడిగామన్నారు. పర్మిషన్ ఇచ్చినట్టే ఇచ్చి అడుగడుగునా పాదయాత్రను అడ్డుకోవడం హేయమైన చర్య అని, ఆరుగురికి పర్మిషన్ ఇచ్చారు. ఇద్దరు, ముగ్గురుతో పాదయాత్ర చేస్తుంటే కూడా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని, గర్నెపూడి ఆంజనేయ స్వామి ఆలయం నుండి చేజర్ల కపోతేశ్వర ఆలయం వరకు శాంతియుతంగా సాగే ఈ యాత్రకు అనుమతి ఇవ్వాలని సత్తెనపల్లి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, చిలకా పూర్ణ, ముప్పాళ్ల మండల ఉపాధ్యక్షులు గౌస్, నకరికల్లు ఉపాధ్యక్షులు రఫీ,టీడీపీ నాయకులు యర్ర వెంకటేశ్వర్లు, మరియు జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సమాధుల పండుగ

విశాలాంధ్ర-రెంటచింతల: మృతి చెందిన తమ కుటుంబీకుల ఆత్మకు శాంతి కలగాలని మండల కేంద్రమైన రెంటచింతలలో క్రైస్తవులు సమస్త పరిశుద్ధ ఆత్మల పండుగ దినోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక కానుక మాత దేవాలయం ప్రాంగణం సమీపంలోని క్రైస్తవ స్మశాన వాటికలోని తమ పూర్వీకుల సమాధులను శుభ్రం చేసి రంగులు వేసి వివిధ రకాల పూలతో అలంకరించారు. సమాధుల వద్దకు వెళ్ళి తమ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులను వెలిగించి ప్రార్థించారు. సాయంత్రం కుటుంబ సభ్యులంతా సమాధుల వద్దకు చేరుకుని అక్కడే గడపటం ఆనవాయితీగా వస్తోంది. సమాధుల వద్ద పండుగ జరుపుకుంటే తమ వారితో కలిసి ఉన్నామన్న భావన కలుగుతుందని చెబుతారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు ఇక్కడికి చేరుకుని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ తమ కుటుంబీకుల సమాధుల వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, చనిపోయిన వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. విచారణ గురువులు వై ఎల్ మర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విచారణ గురువులు అగస్టిన్, ఎలీషా రాజు, హృదయ రాజ్, ఏరువ బాలశౌర్రెడ్డి పలువురు కన్యాశ్రీలు, విశ్వాసులు పాల్గొన్నారు.

పథకాలు సక్రమంగా అందేలా చూడటమే లక్ష్యం

విశాలాంధ్ర-శావల్యాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలింతలు, చిన్నారులు, విద్యార్థులకు అందిస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అందేలా చూడటమే తమ శాఖ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని గంటావారిపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని, శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని, టెక్ హెూమ్ రేషన్‌ని తనిఖీ చేశారు. ఆ సమయంలో కోడిగుడ్డు పరిమాణం 50 గ్రాములు ఉండాల్సి ఉండగా 40 గ్రాములు ఉండటాన్ని గమనించి, మరో రెండు కేంద్రాల్లో తనిఖీచేసి ఏజన్సీదారులతో మాట్లాడతానని తెలిపారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం చిన్నారులతో మాట్లాడాడి, వారికి చాక్లెట్ అందజేశారు. డీఎస్ఓ పద్మశ్రీ, జిల్లా సివిల్ సప్లయి మేనేజర్ లక్ష్మీ, ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ బి.మాణిక్యరావు, తహశీల్దారు జాన్ సైదులు, ఎంఈవోలు మద్దిగుంట సాంబశివరావు, పుసులూరి లలితకుమారి పాల్గొన్నారు.

In the Junior Civil Judge Piduguralla Court

O.S No: 149/23

Between :

గోవిందపురం శివసాయి - Plaintiff (వాది)

And

దారా వెంకటేష్ - Defendant (ప్రతివాది)

పై దావాలో Defendantకి ఎన్నిసార్లు సమన్లు పంపినను సమన్లు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున పై కోర్టువారు Defendantకి ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు తెలియజేయవల్సిందిగా ఆర్డర్ జారీ చేసినారు. కనుక తేది : 17-11-23, ఉదయం 10.30ని॥లకు Defendant కాని అతని తరపు అడ్వకేట్ కాని హాజరు కావాల్సిందిగా కోరడమైనది. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

పెండేల చంద్రకళ

అడ్వకేట్, పిడుగురాళ్ళ.

సెల్ : 9440668769

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల కోర్టు సందు

O.S NO: 259/2022.

బిట్వీన్ :

ఇమ్మడిశెట్టి వెంకటేష్ - వాది

వర్సెస్

గుండా సత్యనారాయణ, తండ్రి పాపయ్య R/o. మాచర్ల - ప్రతివాది

పై నంబరు దావాలో ప్రతివాదికి దావాసమను అందు నిమిత్తము ఎన్నిసార్లు బత్తాలు చెల్లించినను బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున ఈ పేపరు ప్రకటననే దావా సమన్లుగా భావించి ది. 28-11-20 23న ఉదయం 10:30 గంటలకు మీరు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

వాయిదా : ది.28-11-2023

గంగుల శ్రీనివాసరావు,

న్యాయవాది మాచర్ల.

సెల్ : 9949436276.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర- పర్చూరు: గ్రామాల అభివృద్ధిని అధికారులు పరిశీలించారని ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. మండలంలోని ఏదుబాడు, నూత లపాడు, పెద్దివారిపాలెం, రమణాయపాలెం, అడుసుమల్లి గ్రామాలలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. పంచాయతీ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు అమలవుతున్న పథకాలపై సమగ్రంగా పరిశీలించారు. గ్రామ దర్శినిలో పాల్గొన్న అధికారులు ఫిషరీష్ ఏడీ సైదా, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు శ్రీనివాసులు, ఏవీఎల్ ప్రసాద్, శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి రమేష్‌బాబు, గ్రామసచివాలయ ఉద్యోగులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామదర్శిని

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రామ సమస్యల పరిష్కారం కొసమే గ్రామ దర్శిని కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీఓ శేషమాంబ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పిట్టలవానిపాలెం, అల్లూరు గ్రామాల్లో గురువారం గ్రామ దర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్లు హనుమంతరావు, జనిమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చెత్త సంపద సృష్టి డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కవిత, ఈవోపీఆర్డి పద్మజ, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో జరిగే సిపిఎం బస్సు యాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకులు మజుందార్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో యాత్ర గోడపత్రికను విడుదల చేశారు. యాత్ర 8వ తేదిన ఉదయం 10 గంటలకు స్థానిక బొమ్మల సెంటర్ వద్ద సమావేశం జరుగుతుందని, ప్రజలు, రైతులు అధికంగా పాల్గోనాలని కోరారు. చిన్నదాసు, సుబ్బారావు, జక్రయ్య, డేవిడ్, బుల్లయ్య ఉన్నారు.

మిరప పంటపై సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర- పర్చూరు: మిరప పంటలో తెల్లదోమ ఆశించి జెమినీ వైరస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ సిహెచ్ అప్పారావు తెలిపారు. మండలంలోని నూతలపాడు వద్ద మిరప పంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మిరప పంటలో సస్యరక్షణ చర్యలలో భాగంగా ఎకరాకు 25 పసుపు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని, నీమాస్త్రం కాషాయంను వాడాలని సూచించారు. రైతులకు ఖర్చు తక్కువగా ఉంటుందని, దాని ఫలితంతో పంట ఉత్పత్తులు పెరుగుతాయని తెలిపారు. వీరివెంట సీఆర్‌పీలు, రైతులు ఉన్నారు.

టెన్నిస్ బాల్ క్రికెట్‌కు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కు పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఈ నెల 3,4 తేదీలలో మహారాష్ట్ర లోని దొండచ్చా గ్రామంలో జరుగనున్న ఈ టోర్నమెంట్‌కు విద్యార్థులు టీ.పృథ్వి, డి. బంగారుబాబు, డి. సూర్యాసుహాస్, పి.సంతోష్ ఎంపికయ్యారు. ఈ నలుగురు టోర్నమెంట్ లో ప్రతిభ చూపాలని జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ సుప్రసన్న, వైస్‌ప్రిన్సిపాల్ జయలక్ష్మి , పిఈటీ జి శాంతివరప్రసాద్, స్కూల్ సిబ్బంది, తదితరులు కోరారు.

ఆర్డీవోగా సుధారాణి పదోన్నతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండలం తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తు రెవిన్యూ డివిజనల్ అధికారిగా చిన్నం సుధారాణి పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఇనగలూరి మాల్యాద్రిలు బాపట్ల ఏవీఎం సెంటర్ వద్ద తాసిల్దార్ సుధారాణి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.. వారితో పాటు కొట్ర వెంకట రామకృష్ణ,ఎస్.రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-అద్దంకి: స్థానిక భవానీసెంటర్‌లో ఉన్న వేయిస్థంభాల గుడి(శివాలయం) నందు ప్రతి సంవత్సరం నిర్వహించే అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్ర మాన్ని గురువారం శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు మురకొండ ధనుంజయ, తన్నీరు వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె అసెంబ్లీ వైసీపీ సీటుపై నేతల్లో నైరాశ్యం

మోపిదేవే అంటున్న పార్టీ శ్రేణులు
సీటుపై సందేహం.. తేల్చని అధిష్ఠానం

విశాలాంధ్ర - రేపల్లె : నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వైసీపీ సిట్టింగ్ ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావుకు ఈ సారి సీటు లేదనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రేపల్లె అసెంబ్లీ సీటుపై ఎలాంటి సూచనలు చేయక పోయినా, రహస్య అంతర్గత సమాచారం అంటూ ప్రచారం జరుగుతుంది. ఎంపీ మోపిదేవి వరుసగా రెండు సార్లు నియోజకవర్గంలో ఓటమి చెందడంతో ఈ సారి ఎలాగైనా రేపల్లె సీటును కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో వైసీపీ అధిష్టానం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందనే ప్రచారం జరుగుతోంది. సామాజికవర్గాలకు అనుగుణంగా సీటు కేటాయిస్తేనే విజయం చేకూరుతుందని వైసీపీ అధిష్టానం అంచన వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేపల్లె అసెంబ్లీ సీటు కాపు సామాజిక వర్గాని కంటూ ప్రచారం జోరుగా సాగుతుంది. మరోవైపు నియోజకవర్గంలో ప్రతిపక్ష టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్ని సామాజికవర్గాల్లో తనకంటూ కొంత స్థిరమైన ఓటు బ్యాంకు ఏర్పాటు చేసుకోవటంతో వైసీపీ అభ్యర్థి ఎంపికలో జాగ్రత్త వహిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. టీడీపీ, జనసేన పొత్తులతో వైసీపీ పార్టీకి నష్టం జరగకుండా చూసేందుకు కాపు సామాజిక వర్గానికి చెందిన కొత్త వ్యక్తిని తీసుకురావాలనే ఆలోచనలో అధికార పార్టీ లక్ష్యం కావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉండగా పట్టణంలో ఇటీవల జరిగిన బహిరంగ సభల్లో స్థానిక ఎంపీ మోపిదేవి చేసిన వాఖ్యలు అటు ప్రజాల్లోనూ, ఇటు పార్టీ శ్రేణుల్లోనూ సీటుపై భిన్నాభిప్రాయాలకు తావిచ్చింది. మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవగిరి సాంబయ్య ప్రమాణ స్వీకార సభలో ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం ఒక ప్రత్యేక రాజకీయ షేడ్ ఉన్న ప్రాంతమని ఇక్కడ ఎన్ని కార్యక్రమాలు చేసినా, ఎంత అభివృద్ధి చేసినా.. ఆఖరికి వచ్చే సరికి కులాల వ్యత్యాసాల్లో, కులాల బేరుజుతో రాజకీయ పరమైన నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని చెప్తూ కొంత అసహనం వ్యక్తం చేశారు. అంతే కాకుండా రేపల్లె నియోజకవర్గం నుండి తప్పని సరిగా మన అభ్యర్థిని మనం గెలిపించుకోవాలని చెప్పటంతో మోపిదేవికి సీటు లేదనే ప్రచారం ప్రజల్లోనికి వెళ్ళింది.. మరో సభలో ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో నాకు ఎక్కడా సీటు యిచ్చిన, ఇవ్వకపోయినా ఖచ్చితంగా మోపిదేవి అన్నకు సంభందించిన ఏరియా ఏదైనా ఉంటే ఖచ్చితంగా ఆయన గెలుపు కోసం కృషి చేస్తానని అనటంతో పార్టీ శ్రేణులు విస్తుపోయారు. బహిరంగ సభలో సొంత పార్టీ నాయకులు ఇలా నైరాశ్యంతో మాట్లాడటం వెనుక అంతర్యం ఏమిటని పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఎంపీ మోపిదేవికే నియోజకవర్గంలో క్రేజ్

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణకే నియోజక వర్గంలో క్రేజ్ ఉంది. అత్యంత ప్రజాదరణతో పాటు వైసీపీ ప్రస్తుత రాజకీయ నాయకులకు భిన్నంగా వ్యవ హరిస్తూ తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటారు. దాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి అత్యంత అప్తుడు కావటం, తన రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి వివాదరహితుడు సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పార్టీని బలోపేతం చెయ్యటం, ఎన్నికల నిర్వాహణలో మోపిదేవిని మించిన నాయకుడు ఏ సామాజికవర్గంలో లేరనేది వాస్తవం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త అభ్యర్థిని పోటీలో పెడితే వైసీపీ భారీ మూల్యం చెల్లించుకో వలసి వస్తుంది రాజకీయ మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు మెరుగైన వసతులు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలందరికీ మెరుగైన వస తులు, మేలైన ప్రభుత్వ సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గ్రామ దర్శిని కార్యక్రమం జిల్లావ్యాప్తంగా 70 గ్రామపంచాయతీలలో గురు వారం ప్రారంభమైంది. బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల నందిరాజుతోట పంచాయితీలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాడు-నేడు పాఠశాల అభివృద్ధి పనులు, అంగన్ వాడి కేంద్రం, చెత్త సంపద కేంద్రం, పశువుల కొరకు వినియోగించే చెరువును గురువారం ఆయన సందర్శించారు. హైదరపేటలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. నందిరాజుతోటలో గ్రామద ర్శిని కార్యక్రమం ప్రారంభ సూచికగా తొలుత మొక్కలు నాటి స్మృతి వనం శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ సేవలన్ని గ్రామస్థాయిలో ప్రజల వద్దకు చేర్చడమే గ్రామదర్శిని కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలతో ఆయన మమేకమై ప్రభుత్వ సేవలు, వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా అంటూ గ్రామ పెద్దల తోనూ ఆయన మాట్లాడారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం ఎక్కడ అందుతుందో ఆ ప్రాంతం పురోభివృద్ధిలో పయనిస్తుందని కలెక్టర్ చెప్పారు. ఇందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరుతున్నాయా లేదా క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పంచాయితీలలోని ప్రజల అవసరాలను గుర్తించి అత్యవసరమైన వాటిని యుద్ధ ప్రాతిపదికన సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పంచాయతీలను అధికారులు సందర్శించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించామన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. పంచాయతీలో 1,050 గృహాలు ఉండగా తాగునీటి సరఫరా, చెత్త సేకరణ ప్రక్రియను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ఏపీ పోర్టల్ సేవల దస్త్రాలు, సిబ్బందిలో ఒక్కొక్కరు పని తీరునకు సంబంధించిన దస్త్రాలు, హాజరు, స్పందన అర్జీలు, సేవలకు సంబంధించిన దస్త్రాలు, ఫిర్యాదుల సంబంధించిన దస్త్రాలను నిశితంగా పరిశీలించారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద రూ.20 లక్షలతో చేపట్టిన పనులు పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. చెత్త సంపద కేంద్రం, సమీపంలోని చెరువు, స్మశాన వాటికను ఆయన పరిశీలించారు. చెత్త సంపద కేంద్రం ద్వారా వచ్చిన ఆదాయానికి సంబంధించిన దస్త్రాలను ఆయన నిశితంగా పరిశీలించారు. కష్టపడి చదువుకుంటే మీ జీవితాలు మారతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. రూ.ఒక కోటి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు, నూతన భవన నిర్మాణాలను పరిశీలించారు. 6, 9, 10 వ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వంటగది, మెనూ ప్రకారం భోజనం తయారీ పదార్థాలు, పరిసరాలను పరిశీలించిన తదుపరి విద్యా బోధనపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల మాదిరిగానే విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి ఆయన సమాధానాలు రాబట్టారు. తరగతి గదిలో గణితం, సైన్స్ సబ్జెక్టులను బోధించారు. 177 మంది విద్యార్థులకు గాను 147 మంది హాజరు అవడంపై ఆరా తీశారు. గతేడాది విద్యా సంవత్సరంలో 27 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా, 21 మంది ఉత్తీర్ణులయ్యారని అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. మిగిలిన ఆరుగురు పాఠశాలలో చేర్పించడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, రక్తహీనత, పోషణ లోపం రక్తనమూనాలు, పరీక్షలు జరిగిన తీరుపై ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రంలో పదిమంది చిన్నారులు ఉండగా, వయస్సుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు ఉన్నారా లేదా అంటూ యంత్రాలను సైతం పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో 340 మంది చిన్నారుకు వైద్య పరీక్షలు చేయగా, 25 మంది పోషణ లోపంతో బాధపడుతున్నట్లు నిర్ధారించామన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకునేలా చైతన్య పరచాలన్నారు. స్థానికంగా గుర్తించిన అత్యవసరమైన వసతుల కల్పనపై ప్రతిపాదనలు, రూపొందించిన అంచనాల నివేదికలు తక్షణమే పంపాలన్నారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, డి ఎల్ డి ఓ శరత్ బాబు, తహసిల్దార్ సుధారాణి, ఎంపిపి హరిబాబు, జడ్పిటిసి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - రేపల్లె : తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరంతరం పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. టీడీపీ తోనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణ , గ్రామస్థాయిలో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలుకు సమావేశ నిర్వహించినట్లు తెలిపారు. పార్టీని ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. 2024 ఎన్నికల నేపథ్యంలో వార్డు స్థాయి గ్రామ స్థాయి నాయకులు ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల జాబితాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా అవకతవకలు ఉంటే వాటిపై స్పందించి కార్యాలయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. అనంతరం టిడిపి దివంగత నేత ఎర్రం నాయుడు 11 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు జివి నాగేశ్వరరావు వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం ఐటిడిపి జిల్లా అధ్యక్షులు బొర్రా సూర్య రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యసేవలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పట్టణంలోని శీలంవారిపాలెం సచివాలయం పరిధిలోని ప్రజలకు భీమవారిపాలెం బోర్డ్ హైస్కూల్ ఆవరణలో ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య- సురక్ష వైద్య శిబిరము కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక జరుపుతున్న కార్యక్రమం అని తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ 7 కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయానికి సూచనలు ఇస్తున్నారన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించి ఉచితంగా చికిత్స ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాను ప్రతాప్, పట్టణ వైఎస్ఆర్పిపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు,మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, సచివాలయం కన్వీనర్ పేరలి సుభానీ తదితరుల పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార సభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బహుజన రాజ్యాధికార సభ 3వ తేదీన చీరాల గడియారం స్తంభం సెంటర్‌లో సాయంత్రం 5 గంటలకు కాన్సిరాం విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు సంబంధించిన కరపత్రాలను బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ చిర్ర భగత్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు ప్రభాకర్ గౌడ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చెర వినయ్ రాజు దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర పురోభివృద్ధి: వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. వేగేశన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 1వ వార్డు రామకృష్ణ పురంలోని శ్రీ రామాలయం వద్ద నుండి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మెనిఫెస్టో కరపత్రాలు అందించి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి వారిందరికి ఒక్కొక్క ఏడాదికి 15వేల రూపాయలు అందిస్తామన్నారు. ఆడ బిడ్డ నిధి నుండి 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు 1500లు, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. 20లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం క్రింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్ అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకురాలు పల్లం సరోజని, దగ్గుమల్లి రాణి, ఝాన్సీ, నజ్మా, ఫరీద్,పల్లం జీవన్, అడె వంశీ, షాలెంరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో వేధింపులు

విశాలాంధ్ర - చీరాల : రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి, ఇన్నర్ రింగ్‌రోడ్, అంగళ్లు ఘటనలపై కేసులు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారని, చంద్రబాబు కు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిందంటూ కేసు పెట్టి వేధింపులకు గురి చేయడానికి ప్రయత్నించారని తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య అన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల విషయమై పత్రికా ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవోలు ఇచ్చిన అజయ్ కల్లం రెడ్డిని కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో 24 వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి నిస్సిగ్గుగా చంద్రబాబుపై నిందలేస్తూ మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడన్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తయారీ, సరఫరా, డిస్ట్రి బ్యూషన్ పై జగన్ రెడ్డి సిబిఐ విచారణ కోరగలడా అని ప్రశ్నించారు. అధికారంలోకొస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధించి ఫైవ్ స్టార్ హొటళ్లకు మాత్రమే పరిమితం చేస్తానని ఊరూరా తిరుగుతూ జగన్ రెడ్డి హామీ ఇచ్చాడనీ, అధికారంలోకి రాగానే కల్తీ మద్యాన్ని పరిచయం చేసి దోపిడీకి తెరలేపి, 40 లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యా డన్నారు. 30 వేల మంది ప్రాణాలు తీసి ఆడ బిడ్డల మాంగల్యాలు తెంచి, చంద్రబాబు ఏదో చేశాడంటూ కేసు పెట్టడం జగన్‌రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనమన్నారు. అనంతరం స్థానిక 21వ వార్డులో భవిష్యత్తుకు గ్యారంటీ, తెదేపా మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఇంటింటికి తిరిగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ఎన్నికల నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందించు కోవాలని వేమూరు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జల్లి మోహనరావు తెలిపారు. గురువారం వేమూరు తాసిల్దార్ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఐదు మండలాల పరిధిలోని గ్రామాలలో 2014 -2019 సంవత్సరాలలో జరిగిన ఎన్నికల తీరు, సమస్యాత్మకమైన గ్రామాల్లో తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, బందోబస్తుకు కావలసిన సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యలు స్ట్రాంగ్ రూము వద్ద భద్రత ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. 2024 ఫిబ్రవరి,మార్చి నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని దాన్ని దృష్ట్యా ప్రతి ఒక్కరూ ముందుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు.మండలాల వారీగా నివేదికలు తయారు చేయించారు. వాటిని జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తారని అన్నారు. సమావేశంలో రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ, వేమూరు, చుండూరు సిఐలు ఐదు మండలాల ఎస్సైలు వేమూరు అమర్తలూరు చుండూరు తాసిల్దారులు నాగరాజారావు మెహర్ బాబు, సురేష్ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో గ్రామదర్శిని

విశాలాంధ్ర - చీరాల : జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాల మేరకు నియోజక వర్గంలోని, దేవంగపూరి,దేవినూతల, ఈపూరు పాలెం గ్రామ పంచాయితిలలో గ్రామ దర్శిని నిర్వహించామని చీరాల మండలభివృద్ధి అధికారి నేతాజీ తెలిపారు.గురువారం దేవంగపూరి, దేవినూతల,ఈపురూపాలెం గ్రామ పంచాయతీలలో గ్రామ దర్శిని కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలభివృద్ధి అధికారి నేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో పారదర్శకత కోసమే గ్రామ దర్శిని కార్యక్రమమని, ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ,హౌసింగ్ నిర్మాణాలు మెడికల్ ,గ్రామ పంచాయతీ కార్యాలయాలు తనిఖీలు నిర్వహించి రిపోర్టు లను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయ లేదా అని మరింత పారదర్శకంగా సంక్షేమం అందించేందుకు గ్రామదర్శిని దోహద పడుతుందన్నారు.దేవంగపూరి గ్రామ పంచాయతీలో నోడల్ ఆఫీసర్ గా ఆర్డీఓ పి సరోజిని దేవినూతల గ్రామ పంచాయతీలో నోడల్ ఆఫీసర్ గా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి.జాలి రెడ్డి,ఈపూరుపాలెం గ్రామ పంచాయతీలో నోడల్ ఆఫీసర్‌గా బాపట్ల జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసరావు పాల్గొన్నారని తెలిపారు.

విద్యార్థులపై సూక్ష్మ పరిశీలన జరపాలి : డీఈఓ

విశాలాంధ్ర - యద్దన పూడి : ప్రతి విద్యార్థి పై సూక్ష్మ పరిచాలన జరపాలని డీఈవో పివి జె రామారావు అన్నారు. మండలంలోని పోలూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావ్ తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రగతిని పరిశీలించి,విద్యార్థుల చేత లెక్కలు చేయించారు . విద్యార్థుల చేత ఇంగ్లీషు చదివించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో జరిగే అన్ని విషయాల్లో టీచర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటి సిలబస్‌ను అప్పుడు పూర్తి చేస్తూ వర్క్ పుస్తకాలను పూర్తి చేయించి విద్యార్థుల ను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత బాగా ఉండాలని , మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈఓ 2 చిలుకూరి గోపి ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ పాల్గొన్నారు.

చదువు ఆపేసిన వారికి సువర్ణ అవకాశం

విశాలాంధ్ర - చీరాల : వివిధ కారణాల వలన చదువు మధ్యలో ఆపివేసిన వారికీ, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు వారి అర్హతల పెంపుదల కోసం,గృహిణులు,రోజువారి క్లాసులకు అటెండ్ కాలేని వారికి,కేవలం 18 సంవత్సరాలు పూర్తి అర్హతగా పదో తరగతి,తదుపరి ఇంటర్ అతి తక్కువ ఫీజులతో పూర్తి చేసుకునే సదవకాశం ఓపెన్ స్కూల్ ఎడ్యుకేషన్ అని జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం చీరాల ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణంలోని,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రకాశం బాపట్ల జిల్లాల ,జిల్లా సమన్వయకర్త బిజ్జం శ్రీనివాసరెడ్డి , రాష్ట్రవ్యాప్తంగా అమలు పరుస్తున్న ఏపీఓఎస్ఎస్ ఆఫర్ చేస్తున్న టెన్త్,ఇంటర్ కోర్స్ ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరాల పట్టణ పరిసర ప్రాంతాలలోని స్టడీ సెంటర్లు,మేధావి జూనియర్ కాలేజ్,జిల్లా పరిషత్ హైస్కూల్స్ చిన్న గంజాం,ఈపురుపాలెం సమన్వయకర్తలు ఓపెన్ స్కూల్ సిబ్బంది సైకమ్ శ్రీనివాస్,ఎం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యంలో దోచుకుంటూ చంద్రబాబుపై కేసా?

విశాలాంధ్ర-అద్దంకి; దొంగ కేసులతో వేధింపులకు గురిచేస్తూ మద్యంలో దోచుకుంటూ చంద్రబాబుపై కేసా?జీవోలిచ్చిన అజేయకల్లాంరెడ్డిని విచారించరా? అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వైసీపీ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు.గురువారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ నిన్నటికి నిన్న చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసుపెట్టి తన శాడిజాన్ని మరోమారు చూపించాడని జగన్‌రెడ్డిపై ఎమ్మెల్యే రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసులు పెట్టడం నిందలేయడం తప్ప నాలుగున్నర సంవత్సరాలుగా చంద్రబాబు రూపాయి అవినీతి చేశాడని ఇంతవరకు కూడా నిరూపించలేకపోయారన్నారు.జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ,జగన్‌రెడ్డి మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణిచివేసే కుట్ర చేస్తున్నారన్నారు.జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా ,ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశంపార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.